విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 08, డిసెంబర్ 2022

విద్యకే ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పుట్లూరు రోడ్డు శాస్త్రి నగర్ లో బుధవారం కావేరి సముద్రం గ్రామానికి చెందిన మిద్దె చిన్న పుల్లారెడ్డి కుమారుడు, పారిశ్రామికవేత్త, మిద్దె చిన్న పుల్లారెడ్డి సేవా సమితి వ్యవస్థాప కుడు మిద్దె శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మిద్దె చిన్న పుల్లారెడ్డి సేవా సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా శ్రీరామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి మిద్దె చిన్న పుల్లారెడ్డి జ్ఞాపకార్థం చిన్న పుల్లారెడ్డి సేవ సమితి ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఈ సేవా సంఘం ద్వారా కావేరి సముద్రంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశామన్నారు. అలాగే అదే గ్రామంలో పాఠశాలలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేశామన్నారు అనంతరం శ్రీ మిద్దె చిన్న పుల్లారెడ్డి సేవా సమితి అధ్యక్షుడుగా మిద్దె శ్రీరామ్ రెడ్డి కార్యదర్శిగా ఎం.ఏ. రంగారెడ్డి,ఆదినారాయణ రెడ్డి, భూమా సూర్యనారాయణ, నారాయణ, హనుమంత్ రెడ్డి, జయరామిరెడ్డి, రవి శంకర్ రెడ్డి తదితరులను నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-రాయదుర్గం: విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఉన్నత చదువులు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి రాయదుర్గం మండలంలోని వడ్ర

హొన్నూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల, పల్లెపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రము ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలల్లో చక్కగా చదువుకోవాల్సిన పిల్లలు రోజువారీ కూలీలుగా పనులకు వెళ్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. మండలంలోని పాఠశాలల్లో మైనర్ బాలికలను పెళ్లి పేరుతో చదువుకు దూరం చేయకుండా తల్లిదండ్రులను చైతన్య పరచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కళ్యాణదుర్గం డివిజన్ ఆర్డీవో నిశాంత్ రెడ్డి, డీఎల్డీవో శంకర్, రాయదుర్గం మునిసిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, ఏపీఎమ్ఎస్ ఐడీసీ డీఈ చంద్ర శేఖర్ రెడ్డి తహసీల్దార్ మారుతి, ఎంపీడీవో కొండయ్య, ఎంఈవో నాగమణి, ఈవోఆర్డీ రఘు రామారావు, డీ.హీరేహాల్ మండలం తహశీల్దార్ సుబ్రమణ్యం ప్రసాద్, ఎంపీడీవో భాస్కర్ బాబు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆధుకోవాలి

విశాలాంధ్ర -శింగనమల: మండల పరిధిలోని కల్లుమడి గ్రామములో అధికవర్షాలతో నకిలీ విత్తనాల వలన నష్టపోయిన పత్తిపంట పోలాలను ఏపి రైతుసంఘము జిల్లా ప్రధానకార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్, శింగనమల నియోజకవర్గ రైతుసంఘము అధ్యక్షులు మధుయాదవ్ నష్టపోయిన పత్తి పంటను బుధవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా రైతుసంఘము జిల్లా ప్రధానకార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అతివృష్టితో ,నకిలీ విత్తనాల వల్ల దాదాపుగా 80శాతము పైగా

పెట్టుబడులు పెట్టి చీడ పీడలుతో భారీగా నష్టపోవడము జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కనీసము 5శాతము మంది రైతులకు పరిహారము ఇచ్చిన పాపాన పోలేదని, వ్యవసాయ జూదములో ప్రతి యేటా రైతులు నష్టపోవడం జరుగుతున్నదని, 12న జిల్లా కలెక్టర్ కార్యాలయముదగ్గర జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా రైతులు ,కౌలు రైతులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, రామసుబ్బారెడ్డి, సుంకన్న, అదెన్న, మల్లికార్జున, గంపన్న, నాగరాజు, జాఫర్ భాషా,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని మురడి గ్రామంలో నూతనంగానిర్మిస్తున్న సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సచివాలయ పనులను పరిశీలించి భవాన నిర్మాణాన్ని వేగవంగా పూర్తిచేయాలని ఇంజినీరింగ్

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సర్పంచ్ గంగన్నతో గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ,సిసిరోడ్లు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్డీఓ నిషాత్‌రెడ్డి, ఎంపిడిఓ బాస్కర్‌బాబు, ఏఓ బలరామ్, ఎంఈఓ తిమ్మప్ప, డిప్యూటి తహసీల్దార్ బసవకుమార్, పంచాయితీరాజ్ డిఈ రామోహన్,ఏఈ లక్ష్మినారాయణ, అధికారులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పూలకుంట సంజీవులు వర్ధంతి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: సీపీఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ పూలకుంట సంజీవులు 24 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆపార్టీ నాయకులు బుధవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున తో పాటు పలువురు నాయకులు కామ్రేడ్ సంజీవులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, నాయకులు నాగరాజు,శ్రీకాంత్,రమేష్,ధనుంజయ,రాము, వెంకట్, నారాయణ, రాజు, కుళ్లాయప్ప, రెడ్డప్ప పాల్గొన్నారు.

67 క్వింటాళ్ల సబ్సిడీ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నుంచి కర్ణాటక కి అక్రమంగా తరలిపోతున్న 67 క్వింటాళ్ల సబ్సిడీ బియ్యాన్ని బుధవారం తెల్లవారుజామున ఉరవకొండ పట్టణ సమీపంలోని బళ్లారి అనంతపురం -బైపాస్ రహదారి వద్ద స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు విజిలెన్స్ ఎస్ఐ ఫణీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సబ్సిడీ బియ్యాన్ని ఇతర వాహనంలోకి మారుస్తుండగా పట్టుకున్నామన్నారు. ఒక బొలెరో, మరో ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని, బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న గందోడి మారేష్, సుధాకర్, చంద్రశేఖర్ అనే వ్యక్తులను కూడా అరెస్టు చేయడం జరిగిందని, బి య్యాన్ని కూడా సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. విజిలెన్స్ అది ,కారులు శివప్రసాద్, ఉరవకొండ సిఎస్డి టి రమేష్ బాబు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని అబ్దుల్ కలాం ఆజాద్ షాదీ ఖానాలో బుధవారం హీరాపురం ఫయాజ్ బాషా, ఫయాజ్ భాష ట్రస్ట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ నాయకుడు ఫయాజ్ భాష తాహసిల్దార్ ముని వేలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫయాజ్ భాష మాట్లాడుతూ ప్రతి నెల క్షయ వ్యాది గ్రస్తులకు పోష్టిక ఆహారమైన పదార్థాలను నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ముని వేలు మాట్లాడుతూ ఫయాజ్ భాష పేదలకు ఇంటి స్థలాలు, వడ్డీ లేని రుణాలు, రక్త పరీక్ష కేంద్రం తదితర సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, ఆశ వర్కర్లు, వక్ఫ్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ మంత్రి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కలవల్లి గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు సోమన్న గౌడ్ కూతురు వివాహ రిసెప్షన్ లో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, కేసప్ప తదితరులు హాజరయ్యారు.

భూమి పూజ

విశాలాంధ్ర-యాడికి: మండల పరిదిలోని పెద్దపేట గ్రామంలోని ప్రజలు చాలా రోజుల నుండి నీటి సమస్య ఎదురుకొంటున్నా సమస్య పరిషరించేలా చూడాలని

బొంబాయి రమేష్ నాయుడు ని కోరగా మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ ఎర్రిస్వామి తో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలియపరిచారు.బ్రదర్ వెంకటనాయుడు దగ్గర ఉండి వాటర్ ట్యాంక్ నుండి ప్రతి ఇంటికి నీరు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో అంజనేయస్వామి గుడి దగ్గర నుండి ఊరు అంతటా ప్రతి ఇంటికి నీరు అందేలా పైప్ లైన్ పనులకి సర్పంచ్ పందు అనురాధ, ఈఓ ఎర్రిస్వామి, వెంకటనాయుడు భూమి పూజ చేసి గుంత తీసి వీధి వీధికి నీరు అందేలా కనెక్షన్స్ ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందు అనురాధ, ఈఓ ఎర్రిస్వామి, ఆర్ డబ్ల్యు ఎస్ జె ఈ దేవా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

12న రైతుల సమస్యలపై ధర్నాను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర -శింగనమల: మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శింగనమల నియోజక వర్గ కమిటీ సమావేశం రాజశేఖర్ శెట్టి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, నియోజకవర్గ కార్యదర్శి టి. నారాయణస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతుల దుస్థితి నీటి నుండి బయటపడిన చేపలాగా తయారైందని, అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గినా కూడా మనకు ఇంధన ధరలు తగ్గకపోవడం ముఖ్య కారణమని, అందువల్లనే అన్ని రకాల వస్తువుల ధరలు అమాంతంగా పెరిగి ముఖ్యంగా రైతులపై అధికభారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా నిత్యవసర సరుకులు ధరలు అమాంతంగా పెరిగి సామాన్యులైన గిరిస్తోందని, అందులో జిఎస్టి అనే పేరుతో పన్నులను పెంచి బడుగు బలహీన వర్గాల నోటికి అందకుండా ధరలతో ఎద్దుకు ముక్కుతాడు వేసినట్లు ఉందని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు కేంద్ర ప్రభుత్వం స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీస్తానని, మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రాగానే పాత నోట్లను రద్దుచేసి ఆ స్థానంలో పెద్ద నోటను ముద్రించి బడా బాబులు సొమ్ము చేసుకునే విధంగా వారికి తోడ్పాటు అందించారన్నారు. ఇప్పుడు 2,000 రూపాయల నోట్లు బడా బాబులు దాచుకొనేందుకు సహకరించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు పెద్ద పీటలు వేసి వారికి తొత్తులుగా మారిపోయారని, అంబానీ, ఆదానీలకు సొమ్ము దోచిపెడుతున్నారని మండిపడ్డారు. రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుమధు యాదవ్ , రాము, చేతివృత్తుదారుల సంఘం జిల్లా అధ్యక్షులు సివి హరికృష్ణ, సింగనమల సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, బికేస్ మండల కార్యదర్శి మర్రి స్వామి, నార్పల మండల కార్యదర్శి సూరి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, రైతు సంఘం నాయకులు గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి, మారుతి, కరుణ, శివారెడ్డి, ఓబిరెడ్డి, చంద్రశేఖర్, ఎస్ భాస్కర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: అనంతపురం జిల్లాలో అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అందుకు నిరసనగా ఈనెల 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి అన్నారు. బుధవారం ఉరవకొండ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆందోళనకి సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన పొలాలను గతంలో సిపిఐ పార్టీ జిల్లా బృందం పర్యటించిందని, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శిలు వన్నూరు సాహెబ్, రైతు సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెన్నారాయుడు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పార్వతీ ప్రసాద్, ఉరవకొండ మండల సిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్, గణపమల్లి, రవికుమార్,వజ్రకరూరు కార్యదర్శి కార్యదర్శి, సుల్తాన్, హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రమణ కూడేరు పార్టీ నాయకులు నబిరసులు శ్రీరాములు, విడపనకల్లు మండల కార్యదర్శి రమేష్, విద్యార్థి సంఘం నాయకులు పెన్నా ఓబులేసు, మహిళా సంఘం నాయకులు వన్నూరమ్మ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: హంద్రీ నీవా పిఎబిఆర్ ఆయకట్టు స్థిరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆపార్టీ రాప్తాడు నియోజకవర్గం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండల నాయకుడు శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని దుయ్యబట్టారు. రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ,సహాయ కార్యదర్శి నాగరాజు, రూరల్ మండల కార్యదర్శి రమేష్,నాయకులు రవీంద్ర,ధనుంజయ, వెంకటనారాయణ, రాజు, రాము ,కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో వేలం పాట నిర్వహణ

విశాలాంధ్ర-విడపనకల్లు: పాల్తూరు గ్రామంలో శ్రీ ఉండబండ వీరభద్ర స్వామి దేవస్థానం నందు సప్లయర్స్ సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు టెంకాయలు విక్రయించు కొను హక్కు ఒక సంవత్సరానికి గాను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఎ. కృష్ణయ్య పర్యవేక్షణలో బుధవారం ఆలయంలో జరిగిన వేలం నందు ఉండబండ గ్రామానికి చెందిన హెచ్. వన్నూరు స్వామి వేలంపాటలో హెచ్చు పాటదారునిగా సప్లయర్స్ సామానులు రూ.1,06,000 దక్కించుకున్నారు. అలాగే టెంకాయలు విక్రయించు కొను హక్కుకు గాను రూ.2,25,000 వేలంలో హెచ్చు పాట పాడి పాటను దక్కించు కొన్నాడు. పాల్తూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దేవరాజు, కానిస్టేబుల్, రజాక్, చంద్ర చంద్రశేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజు, షణ్ముఖ గౌడ్ గోవిందు, ఉండబండ భాస్కర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గురు దత్త జయంతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధర్ఘట్ట గ్రామంలో గురుదత్త ఆశ్రమంలో బుధవారం వైభవ గురు దత్త జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, అష్టోత్తర శ్రీ దత్త వ్రతం హోమం నిర్వహించి పల్లకి సేవ జరిపించిన అనంతరం నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాదిమంది భక్తులు ఆధ్వర్యంలో మొక్కులు తీర్చుకున్నారు.

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న డి. శశాంక్, కె.సాయి కుమార్ అనే విద్యార్థులు అండర్-17 బేస్ బాల్ రాష్ట్ర

జట్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పద్మజాదేవి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, పీఈటీ అభినందించారు.

వ్యవసాయాధికారిగా హెచ్.పెన్నయ్య

విశాలాంధ్ర - విడపనకల్లు: మండల పరిధిలోని రైతులకు మంచి సేవలు అందించామని ప్రత్యేక చొరవ చూపుతామని వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. బుధవారం విడపనకల్లు మండలం నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీక రించారు. ఇక్కడి పనిచేస్తున్న వ్యవసాయ అధికారి ఈ. సునీత కుమారి అనంతపురం బి.సి. ల్యాబ్ కు బదిలీ పై వెళ్ళారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ అధికారి స్థానిక వ్యవసాయ సిబ్బందితో సమావేశమై సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, రైతులకు సేవలు అందిం చాలన్నారు. ఏ.ఈ.ఓ రాఘవేంద్ర వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

సాఫీగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం భవనంలో బుధవారం ఎంపీపీ బొంబాయి ఉమాదేవి రమేష్ నాయుడు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా శాఖల సంబంధించిన అధికారులుఅభివృద్ధి పనుల వివరాలను చదివి వినిపిం చారు. యాడికి పట్టణంలో 27,000 జనాభా కలిగిన ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా చేస్తామని ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ దేవకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందు అనురాధ, తుట్రాళ్లపల్లి సర్పంచ్ సంజీవరాయుడు, లక్ష్యంపల్లి సర్పంచ్ పద్మనాభరెడ్డి,వార్డు సభ్యులు తిరుపతి,అధికారులు తాసిల్దార్ అలెగ్జాండర్, ఎంఈఓ కాశప్ప,ఎంపీడీవో వెంకటేశులు, ఈ ఓ ఎర్రిస్వామి, ఎంఏఓ మహబూబ్ బాషా, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయశాస్త్ర విభాగంలో అడ్మిషన్లు చేపట్టకపోతే యూనివర్సిటీని ముట్టడిస్తాం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అర్ధాంతరంగా నిలుపుదల చేసిన న్యాయశాస్త్ర విభాగానికి చెందిన ప్రవేశాలు యధావిధిగా కొనసాగించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుళ్ళాయ్ స్వామి,చిరంజీవి ఎస్కేయు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని జెడ్పీ ఎదురుగా ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం కర్నూల్ జిల్లా కేంద్రంలో హైకోర్టు ను ఏర్పాటు చేస్తామని చెబుతుంటే మరో వైపు ఎస్కెయూ లో న్యాయశాస్త్ర విభాగానికి అడ్మిషన్లు వద్దంటూ ప్రధాన ఆచార్యులు చెప్పడం సిగ్గు చేటన్నారు. వెంటనే న్యాయ శాస్త్రవిభాగంలో అడ్మిషన్లు కొనసాగించకపోతే విద్యార్థులను సమీకరించి యూనివర్సిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నాయకులు వంశి, ఆనంద్, చిన్న, పవన్, శశి,సిద్దు, విశ్వ, మురళి, నవీన్, వంశి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: అడ్మిషన్లు యధావిధిగా చర్యలు చేపట్టాలని రాయదుర్గం పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఎస్కే యూనివర్సిటీలో అడ్మిషన్లు నిలుపుదల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు మంజు, కొట్రేష్, అంజి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ముట్టడిస్తాం..ఏఐఎస్ఎఫ్

గుంతకల్లు : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్ర విభాగాన్ని మూసివేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా బుదవారం గుంతకల్లు ,గుత్తి పట్టణాలలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు ఏఐఎస్ఎఫ్ గుంతకల్ నియోజవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి చంద్ర,పట్టణ నాయకులు రవితేజ ,రాము ,మధు ,సూరి ,ప్రసాద్ ,కార్తీక్ , ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టెడన్నం పెట్టలేని జగన్ గద్దె దిగాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాష్ట్రంలో నిరుపేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసివేసి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఎగ్గొట్టిన జగన్ ప్రభుత్వం గద్దె దిగాలని మాజీ ఎమ్మెల్యే , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి డిమాండ్ చేశారు . బుధవారం కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి ఆయన కుమారులు మారుతి చౌదరి, ఉదయ్ భాస్కర్ చౌదరి

ఆధ్వర్యంలో 194 రోజులుగా చేస్తున్న అన్నదాన కార్యక్రమం లో పాల్గొని, విద్యార్థులతో కలసి నిరసన చేపట్టిన నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు . టిడిపి మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాపం పల్లి రామాంజనేయులు , మాజీ జడ్పిటిసి సభ్యుడు కొల్లాపురప్ప, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మల్లిపల్లి నారాయణ అనుమప్ప , గడ్డం రామాంజనేయులు , మంజునాథ్ రెడ్డి, బలరాం తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ఒకప్పుడు అగ్రవర్ణాలకే అధికారం అన్న విధానంలో ఉన్న రాజకీయాల్ని.. బీసీలు లేకుండా పదవులు లేవన్న విధంగా మార్పు తెచ్చింది తెలుగుదేశం పార్టీనేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన జయహో బీసీ సభ మీద ఆమె తీవ్రంగా స్పందించారు. అసలు వైసీపీకి బీసీల పేరెత్తే నైతిక హక్కు లేదన్నారు. గతంలో చంద్రబాబు స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు తెస్తే జగన్ వచ్చాక 20శాతానికి తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు

గతంలో బీసీలకు ఎమ్మెల్యే సీటు అంటే ఆశ్చర్యంగా చూసేవారని.. అలాంటి సమయంలో ఏకంగా 80మంది బీసీలను ఒకేసారి అసెంబ్లీకి పంపిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని బీసీలను ప్రసన్నం చేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు.

ఎస్జీఎఫ్ అండర్-17 సాఫ్ట్బాల్, బేస్బాల్ బాల,బాలికల జిల్లా ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు: ఎస్కేయూ క్యాంపస్ స్కూల్లో గురువారం జిల్లాస్థాయి సాఫ్ట్బాల్ బేస్బాల్ జిల్లా జట్ల ఎంపికలను గురువారం నిర్వహించగా దాదాపు 500 మంది క్రీడాకారులు హాజరయ్యారు ముఖ్య అతిథులుగా ఎస్కేయూ వీసీ రామకృష్ణారెడ్డి, రెక్టార్ మల్లికార్జున రెడ్డి, రిజిస్టర్ ఎం.వి లక్ష్మయ్య, సాఫ్ట్బాల్ ఏపీ సీఈఓ సి. వెంకటేసులు, క్యాంపస్ స్కూల్ హెచ్ఎం వసుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే క్రీడలు పాఠశాల స్థాయి నుండే జరగడం వల్ల విద్యార్థులు క్రీడలలో పాల్గొని జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఎంపికై మంచి క్రీడాకారులుగా ఎదిగడానికి దోహదపడుతుందన్నారు. ఈ పాఠశాల స్థాయి టోర్నమెంట్ల నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగారని ఇది ఒక చక్కని వేదికని, మన భారతదేశం తరపున ఆడేలా ఎదగాలని ఆకాంక్షించారు. వెంకటేసులు మాట్లాడుతూ ఎంతో మంది

క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి చక్కటి అవకాశాలను పొంది మంచి ఉద్యోగ అవకాశాలు కూడా పొంద పొందడం హర్షణీయమన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్పూర్తితో ఆటలు ఆడాలని క్రీడాకారులందరూ స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా కార్యదర్శి రవికుమార్, అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ కో-ఆర్డినేటర్ నాగరాజు, ఏపీ ఎస్‌పీఈ అనంతపురం జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఏపీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర, పీడీలు కేశవమూర్తి, ప్రభాకర్, గోపాల్ రెడ్డి, లతాదేవి, జానకి, సమీరా, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 08, డిసెంబర్ 2022

మోసాలకు పాల్పడిన బ్యాంక్ సిబ్బందిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-అమడగూరు: మండల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో జరిగిన అవకతవకలపై పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి అంజినేయులు ఆధ్వర్యంలో సి.పి.ఐ నాయకులు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండల బ్యాంకులో పనిచేసి మోసాలకు పాల్పడిన బ్యాంకు మేనేజర్నీ, ఫీల్డుఅసిటెంటు ని, రీజనల్ మేనేజర్ పైవెంటనే చర్యలు తీసుకోవాలనీ వీరిపై 420 మరియు బ్యాంకును ప్రజలను మోసం చేసిన వారిని అరెస్టు చేయించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారో కానీ, నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి వెంటనే పోలీసు వారికి కంప్లెయింట్ ఇచ్చి వారిని అరెస్ట్ చేపించి రైతుల డబ్బులు రికవరీచేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలనీ, లేనిపక్షంలో సీపీఐ అంచెలంచెలుగా ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. జోక్యం చేసుకోని పక్షంలా ఆర్.బి.ఐ వారికి రాతపూర్వకంగా కంప్లెంటు చేయడానికి మండల సమితి సీపీఐ సిద్ధమవుతోందన్నారు. మండల సమితి కార్యదర్శి కె నారాయణ స్వామి, సహాయ కార్యదర్శులు ఉప్పుపక్కీరప్ప, గంగాదర్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

'మేడాపురంలో చిరుత సంచారం?

"భయం గుప్పెట్లో గ్రామీణులు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలంలోని మేడాపురం పంచాయతీలో గత వారం రోజులకు చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గత పది రోజుల క్రితం చిన్న ముగ్గురాయపల్లి గ్రామంలో గొర్రెల మందపై దాడి చేసి దాదాపు 15 గొర్రెలు పిల్లలను చంపిన సంఘటన మరువకనే సోమవారం రాత్రి మేడాపురం వ్యవసాయ పొలాల్లో గొర్రెల మందపై దాడి చేసి వేట కుక్క తో పాటు మరో మూడు గొర్రెలను పొట్టని పెట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయాన్ని గొర్రెల కాపరులు అటవీ శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి దాడిలో చనిపోయిన గొర్రెలను పరిశీలించారు. గొర్రెల కాపరుల నుండి వివరాలను సేకరించి వెళ్లిపోయారు. అయితే చిరుత సంచరిస్తుందన్న విషయాన్ని అటవీ శాఖ అధికారులు ధ్రువీకరించలేకపోయారు. ఏది ఏమైనా గొర్రెల కాపరులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. ఈ సంఘటనలు చోటు చేసుకున్న తర్వాత ఒంటరిగా రాత్రివేళ పొలాల వద్ద పంటలను కాపాడుకునేందుకు వెళ్లే రైతులు చిరుత పులి భయం పట్టుకుంది. భయం భయంగా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు వేటాడి చిరుత పులిని బంధించి అడవుల్లోకి వదలాలని గ్రామస్తులు కోరారు.

చిన్నారులకు ఆరు లక్షలు ఆర్థిక వితరణ

విశాలాంధ్ర -జె ఎస్ టి యు ఏ: శెట్టూరు మండలం బసంపల్లి గ్రామానికి చెందిన చిన్నారులు అశ్విని, లక్ష్మి తల్లిదండ్రులు కోల్పోయే నిరాశ్రయులుగా ఉన్న విద్యార్థులకు తానా ఫౌండేషన్ ట్రస్ట్ పురుషోత్తం చౌదరి ఆరు లక్షల రూపాయలు చెక్కును బుధవారం కమ్మ భవనంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన, విద్య, వికాసం, ఉపాధి కల్పన అందించేందుకు తానా ఫౌండేషన్ ట్రస్ట్ లక్ష్యసాధన అని అన్నారు. ఏపీ ,తెలంగాణలో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాల్లో చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం సుబ్బారావు,సి. కొండయ్య, సరిపోటి నారాయణ, అమ్మిలినేని వెంకటసుబ్బయ్య, ఆచార్య నారాయణ, శ్రీరాములు, రామచంద్ర పాల

సమాజ సేవ చేయుటలో వారికి వారే సాటి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: సమాజ సేవ చేయుటలో కీర్తిశేషులు

పెనుజూరు రమేష్ సేవలు అనన్యమైనవని, సేవలు చేయుటలో వారికి వారే సాటి అని మెహర్ బాబా సెంటర్ నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా మెహర్ బాబా సెంటర్ ను నిర్వహిస్తూ, అందరి వద్ద మంచి మన్ననలు, మంచి గుర్తింపు పొందిన మహా వ్యక్తి పెనుజూరు రమేష్ అని తెలిపారు. అనంతరం మంగళవారం సాయంత్రం పెనుజూరు రమేష్ మృతి వార్త అందరిని కలిచి వేసింది అని, వారి మృతి తీరని లోటు అని బాధను వ్యక్తం చేశారు. బుధవారం రోజు గిర్రాజు కాలనీలో గల వారి స్వగృహంలో మెహర్ బాబా ప్రేమికులు సంకీర్తన భజనలను నిర్వహించారు. పెనుజూరు రమేష్ కుటుంబం వ్యాపారాన్ని నిర్వహిస్తూ, ఎంతోమంది పేదలకు, విద్యార్థులకు వృద్ధులకు వివిధ రకాలుగా సేవలు అందించడం జరిగిందన్నారు. మెహర్ బాబా లో కీర్తిశేషులు పెనుజూరు రమేష్ ఐక్యం కావడం, వారి ఆశయ సాధనాల కొరకు అందరూ కృషి చేయాలన్న రు. ఏడు సంవత్సరాలుగా వృద్ధులకు వైద్య శిబిరాన్ని ఉచితంగా నిర్వహించడంతోపాటు, మందులను కూడా పంపిణీ చేస్తూ వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు అని తెలిపారు. అనంతరం అంత్యక్రియలు పూర్తి చేశా రు. ఈ కార్యక్రమంలో వందలాది మంది మెహర్ బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణ ప్రశాంతతకు భంగం కలిగిస్తే చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణ ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, నేటి వైయస్సార్ ప్రభుత్వములో ప్రజలు విసిగిపోయారని, త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం"ఇదేం కర్మ- మన రాష్ట్రానికి"కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఒకటవ, రెండవ వార్డులలో పరిటాల శ్రీరామ్తో పాటు నాయకులు, కార్యకర్తలు ఇన్చార్జి నాయకులు పర్యటించారు. పురుషోత్తం గౌడ్, కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, పని కుమార్, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, బోయ రవిచంద్ర, బిరే శ్రీనివాసులు, గొట్లూరు అనిల్, సాహెబ్బి, బిబి లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, పాల్గొన్నారు.

అరెస్టులు చేస్తే ఉద్యమకారులను ఆపలేరు

విశాలాంధ్ర-కదిరి: అక్రమ అరెస్టులు చేస్తే ఉద్యమకారులను ఆపలేరని కదిరి యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేస్తున్నందుకు, రైతుల కోసం ఉద్యమిస్తున్నటువంటి చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ నాయకులు రామచంద్ర యాదవ్ తలపెట్టిన రైతుభేరి సభకు అనుమతి ఇవ్వకుండా ఆయనపై ,ఆయన ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా నేడు జరిగే ఛలో పుంగనూరు కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా కదిరి యాదవ సంఘ నాయకులు సూర్యనారాయణ యాదవ్ , శ్రీరాములు యాదవ్, చంద్ర యాదవ్, నరేంద్ర యాదవ్, యాదవ సంఘ నాయకులను కదిరి పోలీస్ అధికారులు అక్రమంగా అరెస్టులు చేశారు. అక్రమ అరెస్టుల వల్ల మా ఉద్యమాలు అగవు అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమకారుల నోరు మూయించ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని మేలాపురంకు చెందిన రఫిక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి ఉన్నట్టుండి అనారోగ్యంతో చనిపోవడంతో, ఆ కుటుంబం దీనావస్థకు చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం సాయి ప్రసాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ నవీన్ నిచ్చల్ బుధవారం ఆ కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. రఫిక్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మృత్తిని కుటుంబ సభ్యులతో పాటు మేలాపురం గ్రామస్తులు నవీన్ నిచ్చల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి. మల్లికార్జున, విద్యార్థి సంఘం యువ నాయకుడు మింటు కిరణ్ గౌడు, మున్నా వార్ భాష, ముక్తియర్ భాషతో పాటు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

తెప్పోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-కదిరి: పట్టణానికి సమీపంలో ఉన్న దేవరచెరువులో శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి తెప్పోస్తవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ పట్టెం గురు ప్రసాద్ తెలిపారు. ప్రతి ఏడాది మార్గశిర మాసం పౌర్ణమి రోజున శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా ఆలయం నుండి ప్రత్యేక పల్లకిలో మధ్యాహ్నం 1గంటకు దేవర చెరువులో తెప్పోస్తవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామీ కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలిపారు.

వైసీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదు

విశాలాంధ్ర-పుట్టపర్తి : వైసిపి మూడున్నర ఏళ్ల పాలనలో ఒరిగిందేమీ లేదని టిడిపి జిల్లా అధ్యక్షుడు బి.కె పార్థసారథి విమర్శించారు. బుధవారం బీసీలకు సంక్షేమ పథకాలు కొనసాగించాలని బీసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని గణేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. అనంతరం డిఆర్ఓ భాగ్యరేఖకు వినతి పత్రం సమర్పించారు. ఇందులో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కురుబ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సవితమ్మ, మాజీ జెడ్ పి చైర్మన్ పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి కె పార్థసారథి, నిమ్మల కృష్ణప్ప లు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. టిడిపి పాలనలో బీసీల కోసం అనేక పథకాలు ప్రవేశ పెడితే అన్ని రద్దు చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అన్నారు. పేరుకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేశారే తప్ప ఏ ఒక్క దానికి నిధులు కేటాయించలేదు. విభజించు పాలించు సూత్రంతో మూడు ప్రాంతాలలో వికేంద్రీకరణ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారు. గట్టిగా మాట్లాడే బీసీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. సబ్

ప్లాన్ నిధులను దారి బలిసి బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. టిడిపి హయాంలో బీసీలకు అమలు చేసిన పథకాలన్నీ పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. బీసీ గర్జన, జయహో బిసి సభల ద్వారా బీసీలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు ఈ చేతకాని పాలను చూస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు రామాంజనేయులు, బెస్త చలపతి, గిరిధర్ గౌడ్, వడ్డే వెంకట్, సామకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్, ఎల్బిసి నరసింహులు, అంజినప్ప, ఆనంద్, ఈడిగ నీళ్ల రమణ, నారాయణస్వామి, రంగయ్య పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం మరువలేనివి

డీఈవో మీనాక్షి దేవి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: దేశం కోసం ప్రాణాలర్పించిన అమరువీరుల త్యాగం మరువలేనిదని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో"సాయిధ దళాల పతాక దినోత్సవ0" సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని వన్టౌన్ సీఐ. సుబ్రహ్మణ్యం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ప్రజల వద్ద షాపుల వద్ద దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయ నిమిత్తం నిధిని కూడా వసూలు చేశారు. ప్రజల నుండి విశేష స్పందన రావడం జరిగింది. అనంతరం డిఇఓ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం మనందరి విధి అని తెలిపారు."దేశం నాకేమీ ఇచ్చింది అని కాకుండా దేశం కోసం నేను ఏమి చేశాను" అన్నది ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని తెలిపారు. తదుపరి రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ అధ్యక్షులు కొండారెడ్డి, గౌరవ అధ్యక్షులు పి. పెద్దిరెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని రక్షించుటకు దేశ సైనికులు ఎంతో కష్టపడుతున్నారని, అన్నం, నిద్రలు లేక దేశ ప్రజల కోసం పాటుపడడం నిజంగా తీర్చుకోలేని రుణమని తెలిపారు. దేశ రక్షణలో ప్రాణాలు వొదిన

అమరవీరుల కుటుంబాలకు ప్రతి ఒక్కరూ చేయూత ఇచ్చినప్పుడే అది మానవత అవుతుందని తెలిపారు. తదుపరి డిఇఓ మీనాక్షి దేవి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శైలజ ఉపాధ్యాయులు కలిసి నిధిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, మహేశ్వర్, బాల స్వరూప్, శంకరప్ప, రామిరెడ్డి, నాగభూషణం, కొండన్న, సి. పెద్దిరెడ్డి, సుబ్బిరెడ్డి , వన్ టౌన్ ఎస్ఐ. గౌస్ పీరా, ఏఎస్ఐ. రఘురాముడు,పాఠశాల హెడ్మాస్టర్ శైలజ, పిఈ టి.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలన

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పూడికతీత పనులను బుధవారం పి.డి రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ప్రతి కూలీకి పనులు కల్పించి రోజుకు సగటున రూ.257- కూలి అందాల చూడాలన్నారు. కూలీల మాస్టర్ రోల్ ను పరిశీలించి హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. 2023-2024 కు సరిపడే కొత్త పనులను గుర్తించి వాటికి సకాలంలో అంచనాలు వేయలన్నారు. శాశ్వత పనులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. మండలంలో ప్రతి ఒక్క కూలి ఇతర ప్రాంతాలకు వలస పోకుండా స్థానికంగా వారికి పనులు కల్పించాలన్నారు. రత్నగిరి గ్రామంలో రైతు తిమ్మక్క పొలంలో సాగుచేసిన డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలను పరిశీలించి వాటి వలన రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎం.రాయపురం గ్రామంలో రైతు రాజన్న పొలంలో సాగుచేసిన మునగ మొక్కలను పరిశీలించి వాటి స్థితిగతులను అడిగి

తెలుసుకున్నారు. అనంతరం బ్లాక్ ప్లాంటేషన్ ద్వారా నాటిన మొక్కలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మొక్క చనిపోకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిడి ఆదినారాయణ, ఏపీడి జయసింహ, ఎంపీడీవో రామారావు, సిఎల్ఆర్సి సి.డి లక్ష్మీనారాయణ, ఏపీవో నాగరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివకుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు కూలీలు ఇతరులు పాల్గొన్నారు.

తాహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు ధర్నా

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించి వాటిలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మేజర్ పంచాయతీలో నిరుపేదలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చి రెండు సంవత్సరాలుగా వస్తున్న గుణాది వేసిన పాపన్న పోలేదని, ఈ ప్రాంతంలో చిన్న వర్షం పన్న నీరు నిలిచే ప్రదేశం అని వేసవికాలంలో కూడా నీరు నిలుస్తుందని, పొరపాటున చెరువు కట్టలు తెగితే ఊహించలేని ప్రమాదం జరుగుతుందని, అందుకని ఈ లోతట్టు ప్రాంతం కాకుండా తలుపుల మేజర్ పంచాయతీలో ప్రజలకు సురక్షితంగా నివసించేందుకు వీలుగా ప్రభుత్వ భూములు ఉన్నాయని, తక్షణమే రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు ఆ ప్రభుత్వ ప్రాంతాల్లో అర్హులందరికీ ఇంటి పట్టాలి ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ క్రాంతి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. " పిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు హసన్, ఎల్.వి రమణ, సిద్దయ్య, ఖాదర్ బాషా, హుస్సేన్ భాష, టిడిపి నాయకులు ఎద్దుల రాముడు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడాపురం రోడ్డుకు కంపచెట్లు తొలగింపు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలంలోని డా బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నామాల నుండి మేడాపురం గ్రామం వరకు రోడ్డు కిరువైపులా పెంచుకున్న కంపచెట్లను బుధవారం మేడాపురం ఎస్సీ కాలనీ యువకులు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా జెసిబి సాయంతో తొలగించారు. గత కొన్ని నెలలుగా మేడాపురం నామాల రహదారి ఇరువైపున కంపచెట్లు వేపుగా పెరిగాయి. దీంతో రోడ్డుపైన వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉండేది. దీంతో మలుపుల వద్ద ఎదురు ఎదురుగా వస్తున్న వాహనాలు రోడ్డును గుర్తించలేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. దీన్ని గుర్తించిన మేడాపురం ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాలెమ్మ గారి సాయికృష్ణ మరియు వాలంటీర్ పత్తకాలు మల్లికార్జున మరి కొంతమంది దళిత యువ కులు యు.రామాంజినేయులు, పత్తకాల నాగేంద్ర(జెసిబి ఓనర్), యు.ఆంజనేయులు, డి.వెంకటేష్, సి.రాము (ఎలక్ట్రీషియన్), సి.నాగరాజు, వై.నల్లప్ప, డి కాసిం, డి.దేవేంద్ర, బి.నరసిహులు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జెసిబి సాయంతో కంప చెట్లను తొలగించారు. ఎవరో వస్తారని చెట్లను తొలగిస్తారని ఎదురు చూడకుండా స్వచ్ఛందంగా దళిత యువకులు ముందుకు వచ్చి రహదారి కి అడ్డంగా వేపుగా పెరిగిన కంపచెట్లను తొలగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్ఎంపి డాక్టర్లపై ఆగ్రహం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని ఆర్.ఎం.పి డాక్టర్లపై బుధవారం ప్రభుత్వ డాక్టర్ రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో ఆయన మండల కేంద్రంలోని ఆర్ఎంపీ డాక్టర్లు పనితీరును పరిశీలించి మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి, సెలైన్ బాటిల్స్ ఎక్కించడం, మాత్రలు ఇవ్వడం, పలు రకాల టానిక్కులు నిలువు చేసుకోవడం ఇంజక్షన్లు వేయడం చేయరాదన్నారు. కావున ఇకపై దుశ్చర్యలకు పాల్పడిన శాఖ పరిమమైనా చర్యలు తీసుకోక తప్పదు అన్నారు.

సద్గురు దత్తాత్రేయ గోపుర కలశ స్థాపన

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రానికి కిలోమీటర్ దూరం లో ఎంఎం పాళ్యం గ్రామంలో వెలసిన శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి దేవాలయం నూతన గోపుర కలసస్తావన బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయం లో ఉదయం నుంచినే సుప్రభాత సేవలు, మహాగణపతి పురస్సర నవగ్రహహెూమం, మృత్యుంజయ హెూమ, వాస్తు హోమం మధ్యాహ్నం గోపుర కలశాస్థాపన, పూర్ణాహుతి, పంచామృత అభిషేకం, సహస్రనామ పూజ కార్యక్రమం నిర్వహించారు.

జనసేన నాయకుడిపై దాడి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలో తాహసిల్దార్ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ స్థలానికి కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని, ఆ స్థలాల్లోగుట్టు చప్పుడు కాకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారని, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్, మండల అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యదర్శి సురేష్ వైసిపి నాయకులపై, ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణపై దుర్భాష లాడాడని, వైసిపి నాయకులు మంగళవారం రాత్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే గాంధీ సర్కిల్లో సురేష్ పై కొంత మంది దాడి చేశారని, ఈ దాడి ఘటన తర్వాత సురేష్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరి జరిగిన విషయం పోలీసులకు తెలిపారు. ఈ సంఘటనను జిల్లా స్థాయి జనసేన నాయకులు తెలియడంతో జిల్లాస్థాయి జనసేన నాయకులు టిసి వరుణ్ , చిలకం మధుసూదన్ రెడ్డి తదితర జనసేన నాయకులు గోరంట్ల స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకుని సురేష్ ని పరామర్శించారు. తదనంతరం పోలీస్ స్టేషన్ చేరుకొని దాడి చేసిన వైసిపి నాయకులను అరెస్టు చేసి సురేష్ కు న్యాయం చేయాలని జనసేన నాయకులు సిఐ సుబ్బరాయుడు కు తెలిపారు.

గ్రంథాలయం తనిఖీ

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ ఎల్ ఎం ఉమాదేవి, జిల్లా కార్యదర్శి రమ లు ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు గ్రంథాలయ నిర్వహణ రికార్డులను హాజరు నమోదు రికార్డులను గ్రంథాలయానికి మంజూరైన వివిధ రకాల పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దినపత్రికలు వార పక్ష పత్రికలు విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పత్రికలను జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉండేలా చూడాలని గ్రంథాలయ అధికారి జీవన కి సూచించారు. గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రంథాలయంలో పాఠకుల లను గౌరవిస్తూ ఆప్యాయంగా పలకరించాలని సూచించారు. స్థానిక గ్రంథాలయ సిబ్బంది నాని, స్వామి, హాజరయ్యారు.

నాణ్యత తప్పనిసరి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, ప్రభుత్వ ఆదేశాల మేరకు భోజన పంపిణీ విషయములో నాణ్యత తప్పక పాటించాలని ఎంఈఓ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మండల పరిధిలోని నాగలూరు, గొట్లూరు, బడన్నపల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ తరగతులు లోని విద్యా బోధనను వారు పరిశీలించారు. ప్రతి ఉపాధ్యాయుడు టిఎల్ఎం లెసన్ పద్ధతిని ఉపయోగించి, విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల భవనానికి భూమి పూజ

విశాలాంధ్ర-కదిరి: కదిరి మండల పరిధిలోని ఏర్రదొడ్డిలో మండల ప్రాథమిక పాఠశాల భవనానికి ఎంపీపి అమర్నాథ్ రెడ్డి భూమి పూజ చేశారు.నాడు నేడు రెండవ విడతలో భాగంగా పాఠశాల నిర్మాణంలో నాణ్యతతో కూడిన పనులను ప్రారంభించి మార్చి నాటికి పూర్తి చేస్తామని రానున్న విద్య సంవత్సరానికి అన్ని సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు గ్రామ

స్కూల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీలోని సెంట్రల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో సిపిఐ నాయకులు మరియు ఏఐఎస్ఎఫ్ నాయకులు పరిశీలించి వివిధ అంశాలను సమస్యలను గుర్తించారు. పాఠశాల భవనాల పైకప్పులలు పెచ్చులుడుతున్న దృశ్యాలను అలాగే పిల్లలకు తాగునీటి సౌకర్యం లేక పిల్లలు ఇంటి నుంచి నీరు తెచ్చుకుంటున్నా దృశ్యాలను మరియు మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి నీరు లేకపోవడం మరియు క్లాస్ రూమ్ లో లేవని ఉద్దేశంతో పిల్లలను వరండాలో కూర్చోబెట్టి బోధించడం వలన పిల్లల మీదకి కోతలు బేడతా తో ఇబ్బంది పడుతున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు లేడని ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడంలేదని, అలాగే గేమ్స్ స్పోర్ట్స్ ఆడాలంటే బయటికి పంపడం లేదని, టాయిలెట్స్ సౌకర్యము లేదని విద్యార్థులు తెలిపారు.

అంబేద్కర్ని విస్మరించిన అధికార పార్టీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండకు తలమానికమైన అంబేద్కర్ సర్కిల్లో గల అంబేద్కర్ 66 వ వర్ధంతి మంగళవారం జరిగింది. అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలు, ప్రజా సంఘ నాయకులు, దళిత సంఘాలు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారనీ, కానీ అధికార పార్టీలో కొంతమంది ప్రధాన ప్రజా ప్రతినిధులు ఆయన సూచించిన ప్రతిఫలాలు అనుభవిస్తూ కనీసం ఆయన వర్ధంతి గుర్తుంచుకోలేక పోవడం శోచ నియమామని ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న తెలుపుతూ ఆయనకు నివాళులు అర్పించడం మరిచారు. అదేవిధంగా పెనుకొండ ఒక నగర పంచాయతీ ప్రధాన అధికారులు విగ్రహ ప్రాంతాన్ని శు భ్రపరచకపోవడం ఇది ఒక సోషనీయం. అదేవిధంగాగతంలో కూడా నగర పంచాయతీ ప్రధాన అధికారులు 75 స్వాతంత్ర అమృతహోత్సవం సందర్భంగా ప్రధాన కూడలిలో ఉన్న అన్ని విగ్రహాలకు విద్యుత్ అలంకరణ చేసి భారతదేశానికి దిశా నిర్దేశ సూచించి వెలుగునిచ్చిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ ప్రధానమైన కూడలి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి విద్యుత్ అలంకరణ మరిచారు. ఈ విధంగా అంబేద్కర్ ను నిర్లక్ష్యం చేయడం పట్ల అన్ని సామాజిక వర్గాలు ప్రభుత్వ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

పుట్టపర్తికి తరలిన మండల బిసి నాయకులు



విశాలాంధ్ర-సికేపల్లి: జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గం చెన్నై కొత్తపల్లి మండలం నుండి పలువురు బీసీ నాయకులు పుట్టపర్తిలో జరుగుతున్న ఇదేం కర్మ బీసీలకు కార్యక్రమానికి బుధవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అపద్ధపు హామీలతో, బిసిలకు ఏమాత్రం ఉపయోగం లేదని బిసి నాయకులు పేర్కొన్నారు. వివిధ బిసి కులాల ఫెడరేషన్లకు, కార్పొరేషన్లకు నిధులను కేటాయించాలని, ఆదరణ పథకాన్ని అమలు చేయాలని, ఇతర బిసిల యొక్క సమస్యలు పరిష్కరించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 10% రిజర్వేషన్ తగ్గించే జి ఓ నెంబర్ 217 ను ఉపసంహరించుకోవాలని కోరుతూ జిల్లా కేంద్రంలో కలెక్టర్కి వినతి పత్రం సమర్పించడానికి ఐక్యంగా వెళుతున్నామని అన్నారు. కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం బిసి నాయకులు మాజీ ఎంపీపీ రంగయ్య, జిల్లా బిసి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి అంకె అమరేంద్ర, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి ఎజ్జే శంకర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు బెస్త నాగార్జున, బసినేపల్లి తెదేపా సీనియర్ నాయకుడు పార్థసారథి, ఆమిదాలకుంట కుళ్ళాయప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.